క్లుప్తంగా

వైద్యశిబిరాలు సద్వినియోగం చేసుకోవాలి

మోత్కూరు : ఉచిత వైద్యశిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మోత్కూరు మున్సిపల్ చైర్‌పర్సన్ తీపిరెడ్డి సావిత్రి అన్నారు. మున్సిపల్ కార్యాలయం ఆవరణలో మంగళవారం ఉచిత వైద్యశిబిరాన్ని మల్లారెడ్డి నారాయణ మల్టీస్పెషాల్టి ఆస్పత్రి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ శిబిరాన్ని చైర్‌పర్సన్ ప్రారంభించి మాట్లాడారు. సుమారు 250 మందికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. కమిషనర్ సి.శ్రీకాంత్, వైస్ చైర్మన్ బి.వెంకటయ్య, కౌన్సిలర్లు వెంకన్న, కళ్యాణ్‌చక్రవర్తి,స్వామి, కుమార్, విజయ, రజిత, సుజాత, కోఆప్షన్ మెంబర్లు గనగాని నర్సింహ్మ, క్యాంపు ఇన్‌చార్జ్ జె.ఓబుల్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ టి.మేఘారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు అనిల్, రమేష్, లెంకల వేణు తదితరులు పాల్గొన్నారు.

దివీస్ ఆధ్వర్యంలో వైద్యశిబిరం

వలిగొండ : మండలంలోని గోకారంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు దివీస్ లెబోరేటరి సౌజన్యంతో వైద్యులు శశిధర్ వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం వారికి అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తుర్కపెల్లి మాధవి సురేందర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు తిరుపతి రెడ్డి, ఉపాధ్యాయులు సోమిరెడ్డి,సురేంద్ర,దివీస్ ప్రతి నిధులు సాయి కృష్ణ, వల్లూరు వెంకట్ రాజు పాల్గొన్నారు.

డీఎల్‌పీఓ విచారణ

గుండాల : గుండాల గ్రామ పంచాయతీ మల్టీపర్పస్ సిబ్బందిపై జిల్లా కలెక్టర్‌కు చేసిన ఫిర్యాదు మేరకు మంగళవారం భువనగిరి డీఎల్‌పీఓ గ్రామ పంచాయతీలో విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా డిసెంబర్ 19, 2022న గుండాల గ్రామ పంచాయతీ ఆరో వార్డు సభ్యుడు అన్నెపర్తి భిక్షం, గ్రామ పంచాయతీలో పని చేస్తున్న నలుగురు మల్టీపర్పస్ వర్కర్లకు గాను ఇద్దరు మాత్రమే ఎంపీడబ్ల్యూగా విధులు నిర్వర్తిస్తూ మిగతా ఇద్దరిలో ఒక్కరు బిల్ కలెక్టర్‌గా, మరొక వ్యక్తి ట్రాక్టర్ డ్రైవర్‌ను అంటూ ప్రైవేట్ వ్యక్తిని ట్రాక్టర్‌పై డ్రైవర్‌గా నియమించి విధులు చేయిస్తున్నారని కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఆరోపణలపై డీఎల్‌పీఓ విచారణ చేపట్టి నివేదికను ఉన్నతాధికారులకు పంపించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ జనార్దన్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రమేష్‌తో పాటు మల్టీపర్పస్ సిబ్బంది ఉన్నారు.

బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా స్వరూపరాణి

భువనగిరిటౌన్ : కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం భువనగిరి మండల బ్లాక్ అధ్యక్షురాలిగా భువనగిరి మండల జమ్మాపురం గ్రామానికి చెందిన చిన్నబత్తిని స్వరూపరాణిని నియమిస్తున్నట్లు ఆ పార్టీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు నీల పద్మ నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా స్వరూపరాణి మాట్లాడారు. రానున్న రోజుల్లో మహిళాలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటం చేస్తామన్నారు. కార్యక్రమంలో పసల ప్రసన్న, పోలిశెట్టి నిర్మల, అయిల లలిత పాల్గొన్నారు.

బీటీ రోడ్లకు మరమ్మతులు చేపట్టాలి

వలిగొండ : మండలంలోని వివిధ గ్రామాలకు వెళ్లే మార్గాల్లో ధ్వంసం అయిన బీటీ రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు పల్లెర్ల సుధాకర్ అన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని డీసీసీ అధ్యక్షుడు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి స్వగృహంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కొండూరు సాయి, రాపోలు శ్రీనివాస్, మైసోళ్ల ప్రవీణ్,మైసోళ్ల వెంకటేశం,బత్తిని వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

తల్లిదండ్రులను గౌరవించాలి

భువనగిరిటౌన్ : నవమాసాలు మోసి పెంచి పెద్ద చేసిన తల్లిదండ్రులను పెద్దయ్యాయక వారిని ఆప్యాయంగా, గౌరవంగా చూసుకోవాలని మాతృభాషా పరిరక్షణ కమిటీ అధ్యక్షుడు కాచరాజు జయప్రకాశ్‌రావు అన్నారు. తల్లిదండ్రుల పూజా దినోత్సవం పురస్కరించుకుని భువనగిరి పట్టణంలోని గాంధీనగర్ ప్రభుత్వం ఉన్నత పాఠశాలలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగాఆయన హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నల్లబోతుల శ్రీధర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌టీపీలోకి లక్ష్మణ్



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న షర్మిల

వలిగొండ : మండలంలోని వేములకొండకు చెందిన మాజీ వార్డు సభ్యుడు ఇంజమూరి లక్ష్మణ్, సీఐటీయూ మాజీ డివిజన్ కార్యదర్శి కడిగల నర్సింహాలు మంగళవారం వైఎస్సార్‌టీపీ జిల్లా అధ్యక్షుడు అతహర్ ఆధ్వర్యంలో వైఎస్సార్‌టీపీలో చేరారు. పార్టీ లో చేరిన వారికి పార్టీ అధినేత్రి వైఎస్ షర్మిల తన క్యాంప్ కార్యాలయంలో పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు సుర్వి వెంకటేష్ గౌడ్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు రమేష్, నాయకులు సాయి నివాస్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలకు మల్లన్నగుట్ట ముస్తాబు

నేటినుంచి భ్రమరాంబ మల్లికార్జున స్వామి జాతర

- చిన్న శ్రీశైలంగా పేరొందిన దేవాలయం
- ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి చేసిన ఆలయ కమిటీ



మల్లన్నగుట్టపై ప్రధాన దేవాలయం

రామన్నపేట : మండలంలోని నిధానపల్లిగ్రామ శివారులో చిన్న శ్రీశైలంగా పేరొందిన శ్రీ భ్రమరాంభ సమేత మల్లికార్జునస్వామి దేవాలయం(మల్లన్న గుట్ట) బ్రహ్మోత్సవాలకు ముస్తాబవుతుంది. నేటి నుంచి ఈనెల 21వ వరకు ఉత్సవాలను వైభవంగా నిర్వహించనున్నారు. గుట్ట ఎగువభాగంలో గుహాంతరాళమున మహామునుల తపోస్థలములు, స్వామి పుట్టులింగములు ఉండుట మల్లన్న గుట్ట ప్రత్యేకత. ఈగుట్టపై నిద్ర చేస్తే భక్తులు ఆయురారోగ్యాలు, భోగభాగ్యములను పొందుతారని నమ్మకం. గుట్టలపై ఉన్న కోనేరుకూ విశిష్టత ఉంది. కోనేటిలోని నీటిని తీసుకువెళ్లి పంటలపై చల్లితే చీడపీడలు తొలగి పంటలు బాగా పండుతాయని, పశువులపై చల్లితే పాలు సమృద్ధిగా ఇస్తాయని, రోగాలు మాయమవుతాయని ప్రజల విశ్వాసం. ప్రతీయేడు మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా గుట్టపై కొలువై ఉన్న స్వామివారి బ్రహ్మోత్సవాలు వీరశైవ ఆగమోక్తంగా కన్నుల పండువగా నిర్వహించనున్నారు. జాతరకు పెద్ద ఎత్తున హాజరుకానున్నారు.

బ్రహ్మోత్సవాల వివరాలు

ఈనెల 15న గణపతిపూజ, స్వస్తివాచనము, అంకురార్పణ, ధ్వజస్తంభంనకు జల, ధాన్య, పుష్ప, ఫల, పంచశయ్యాధివాస పూజలు నిర్వహణ, 16న జీవ ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన, జెడ్పీటీసీ పున్న లక్ష్మీజగన్‌మోహన్ ఆధ్వర్యంలో అన్నదానం, 17న ఆంజనేయ స్వామి అభిషేకం, 18న ధ్వజారోహణం, బిల్వార్చనపూజలు, శ్రీ భ్రమరాంభ సమేత మల్లికార్జునస్వామి వేంచేపు చేయుట జాగరణములు, 19న శ్రీ రుద్ర చండీహోమం అన్న అన్నసంతార్పణం, శ్రీ భ్రమరాంభ సమేత మల్లికార్జున స్వామి కల్యాణం, 20న రుద్రచండీ హవనం, నార్మాక్స్ డైరెక్టర్ మందడి ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో అన్నదానం, వీరభద్రస్వామి పూజ, ఖడ్గాలు, ప్రభల ఊరేగింపు భద్రకాళీ అమ్మవారిపూజ, తెల్లవారుఝామున అగ్నిగుండాలు, 21న గెలుపు ఉత్సవాలను నిర్వహించనున్నారు.

ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి



బ్రహ్మోత్సవాల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. దేవాలయానికి రంగులు వేయడం తోపాటు హోమశాలను నిర్మించాం. మైదానాన్ని చదును చేయించడం పూర్తయింది. దేవాలయ అభివృద్ధికి దాతలు, ప్రజాప్రతినిధులు సహకరించాలి ఉత్సవాలలో ప్రజలందరూ భాగస్వాములు కావాలి.

– కొండ మల్లయ్య, చైర్మన్ దేవస్థాన కమిటీ

ఉత్సవాలను జయప్రదం చేయాలి



మల్లన్నగుట్టపై కొలువైఉన్న శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామిపై పరిసరప్రాంత ప్రజలకు అపారమైన నమ్మకం. వారంరోజుల పాటు నిర్వహించే బ్రహ్మోత్సవాలకు భక్తులు అధికసంఖ్యలో హాజరై జయప్రదం చేయాలి. గుట్ట అభివృద్ధికి సహకరిస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే, దాతలకు ధన్యవాదాలు.

– గుత్తా నర్సింహారెడ్డి సర్పంచ్, నిదానపల్లి

అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన ఘనుడు కేసీఆర్



సీసీరోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

రామన్నపేట : తెలంగాణలో అసాధ్యం అనుకున్న పథకాలను సుసాధ్యం చేసిన ఘనుడు సీఎం కేసీఆర్ అని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య తెలిపారు. మండలంలోని ఉత్తటూరులో రూ. 20లక్షలతో నిర్మించే గ్రామపంచాయతీ భవనంతోపాటు రూ.5లక్షల సీసీరోడ్డు పనులకు, ఇస్కిళ్లలో రూ.15లక్షలు, జనంపల్లి రూ.12లక్షలతో నిర్మించే సీసీ రోడ్డు నిర్మాణ పనులకు మంగళవారం ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. కేసీఆర్ దార్శనిక పాలనతో తెలంగాణ దేశంలోనే నంబర్‌వన్‌గా నిలిచిందని తెలిపారు. బీఆర్ఎస్ పేదల కోసం పనిచేస్తుంటే బీజేపీ పెద్దలను బాగు చేస్తుందని ఎద్దేవా చేశారు. ఎవరెన్ని కుట్రలు చేసినా నియోజకవర్గ అభివృద్ధి విషయంలో రాజీపడేదే లేదని స్పష్టం చేశారు. అనంతరం మండలకేంద్రంలో బోడ హర్షవర్ధన్ అత్యవసర చికిత్సకోసం సీఎం సహాయనిధి నుంచి మంజూరైన రూ.3లక్షల ఎల్‌ఓసీని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కన్నెబోయిన జ్యోతీబలరాం, పీఏసీఎస్‌చైర్మన్ నంద్యాల భిక్షం రెడ్డి, మార్కెట్ వైస్‌చైర్మెన్ కమ్మంపాటి శ్రీనివాస్, సర్పంచ్‌లు కోళ్ల స్వామి, బందెల యాదయ్య, రేఖ యాదయ్య, ఎంపీటీసీ వేమవరపు సుధీర్‌బాబు, ఎంపీడీఓ జలేందర్‌రెడ్డి ఎతం గాలయ్య, బీఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్ష కార్యదర్శులు మందడి ఉదయ్‌రెడ్డి, పోచబోయిన మల్లేశం, సర్పంచ్, ఎంపీటీసీలఫోరం అధ్యక్షులు గుత్తా నర్సింహారెడ్డి, తిమ్మాపురం మహేందర్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు సాయి, దామోదర్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, సైదులు, డైరెక్టర్లు యాదయ్య, ఉపేందర్‌రెడ్డి, అయిలయ్య, నరేందర్, ఉపసర్పంచ్ నవ్య పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాల కరపత్రం ఆవిష్కరణ

ఈనెల 15 నుంచి 21వరకు నిధానపల్లి మల్లన్నగుట్టపై నిర్వహించే శ్రీ భ్రమరాంభ సమేత మల్లికార్జునస్వామి బ్రహ్మోత్సవాల కరపత్రాన్ని మంగళవారం నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య నార్కట్‌పల్లిలోని ఆయన నివాసగృహం వద్ద ఆవిష్కరించారు. గుట్టపైకి గతంలో ఘాట్‌రోడ్డు నిర్మించినట్లు తెలిపారు. ఇటీవల విద్యుద్దీకరణకు రూ.2లక్షలు మంజూరు చేసి పనులు చేయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుత్తా నర్సింహారెడ్డి, బీఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు మందడి ఉదయ్‌రెడ్డి, ఉత్సవకమిటీ చైర్మన్ మల్లయ్య, వర్కాల మొగులయ్య, ఉపసర్పంచ్ లక్ష్మణ్, పాల్గొన్నారు.

సంక్రమణ వ్యాధుల నివారణ కిట్ల పంపిణీ



భువనగిరి : ఆరోగ్య మేళా ర్యాలీలో పాల్గొన్న ఎంపీపీ నిర్మల, వైద్యసిబ్బంది

భువనగిరి : ప్రతి ఒక్కరూ యోగా చేయడం ద్వారా ఆరోగ్యంగా ఉండవచ్చని ఎంపీపీ నరాల నిర్మల అన్నారు. మంగళవారం మండలంలోని బస్వాపురం గ్రామంలో ఆరోగ్య మేళాకార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఎన్‌సీడీ కిట్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కస్తూరి మంజుల, మండల వైద్యాధికారి యామిని, డాక్టర్ రమాదేవి, పర్యవేక్షక సిబ్బంది నవీన్, సురేష్, మహమున ఆశకార్యకర్తలు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని శివారెడ్డిగూడెం గ్రామంలో మంగళవారం ఆయుష్మాన్ భారత్ కార్యక్రమంలో భాగంగా ఆరోగ్యమేళా నిర్వహించారు. ఈ సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. అలాగే గ్రామస్తులకు సైకిల్ పోటీలు నిర్వహించారు. యోగాసనాలపై శిక్షణ తరగతులను నిర్వహించారు. సీజనల్‌వ్యాధులు, పరిసరా పరిశుభ్రత, ఆరోగ్యం, పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. అనంతరం స్థానిక అంగన్‌వాడీ, ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులతో పాటు గ్రామస్తులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పీసర్ల మంజుల మహిపాల్‌రెడ్డి, ఎంపీటీసీ అమృత ధర్మారెడ్డి, ఉపసర్పంచ్ రాజేందర్, డాక్టర్ సుమ, ఏఎన్‌ఎం ఎస్. వరలక్ష్మి, ఆశలు పాల్గొన్నారు.

గుండాల : అసంఘటిత సంక్రమణ వ్యాధుల నివారణ కిట్లను ఎంపీపీ తాండ్ర అమరావతి సుద్దాలలో మంగళవారం పంపిణీ చేశారు. సుద్దాల, కొమ్మాయిపల్లి, సీతారాంపురం, మాసాన్‌పల్లి, పెద్ద పడిశాల గ్రామాలకు ప్రభుత్వం వెల్‌నెస్ సెంటర్లు మంజూరు చేసినట్లు తెలిపారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో సైకిల్ ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉపేంద్ర, ఉపసర్పంచ్ రవి, జిల్లా కోఆప్షన్ సభ్యుడు ఎం.డి.ఖలీల్, మండల వైద్యాధికారి హైమావతి, పంచాయతీ కార్యదర్శి మధు, ఏఎన్‌ఎం రజియా భేగం, హెచ్.వి.రాణా, రైతు సమితి మండల కోఆర్డినేటర్ పాండరి, నగేష్ పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం : మండలంలోని పుట్టపాక గ్రామంలో రోగులకు ఎన్‌సీడీ కిట్లును సర్పంచ్ సామల భాస్కర్ మంగళవారం పంపిణీ చేశారు. మధుమేహం, బీపీ రోగులు ఎన్‌సీడీ కిట్లు సద్వినియోగం చేసుకొవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్‌ఎం సుజాత, గంజి మల్లికార్జున్, దోటి లింగయ్య, ఐతరాజు రాములు, రమేష్ పాల్గొన్నారు.

పల్లె దవాఖాన ప్రారంభం

ఆలేరురూరల్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు మెరుగైన ఆరోగ్యాన్ని అందించాలనే ఉద్దేశ్యంతో మండలంలోని కొలనుపాకలో ఏర్పాటు చేసిన పల్లె దవాఖానను మంగళవారం సర్పంచ్ ఆరుట్ల లక్ష్మిప్రసాద్‌రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. ఈకార్యక్రమంలో బీఎంఎస్ డాక్టర్ భరత్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంగుల శ్రీనివాస్, ఆంజనేయులు, ఆశా వర్కర్లు సునీత, లలిత, నీలవేణీ, రాధిక, కవిత పాల్గొన్నారు.

తెలంగాణ ప్రజలను నిండా ముంచిన కేసీఆర్



బొమ్మలరామారం : సమావేశంలో మాట్లాడుతున్న హరి శంకర్ గౌడ్



ఆత్మకూరు (ఎం) : మాట్లాడుతున్న బీజేపీ జిల్లా ఇన్‌చార్జ్ నందకుమార్

బొమ్మలరామారం : వ్యవసాయ రుణాలు మాఫీ చేయకుండా డబుల్ బెడ్ రూమ్ ఇవ్వకుండా అప్పుల కుప్పగా రాష్ట్రాన్ని మార్చిన సీఎం కేసీఆర్ తెలంగాణ ప్రజలను నిండా ముంచాడని బీజేపీ విజయం తథ్యమని ఆపార్టీ రాష్ట్ర నాయకుడు సుధగాని హరిశంకర్‌గౌడ్ అన్నారు. మండలంలోని చౌదర్‌పల్లి గ్రామంలో మంగళవారం 'ప్రజా గోస-బీజేపీ భరోసా' స్ట్రీట్ కార్నర్ సమావేశంలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రంగారామాగౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు మాదిరెడ్డి సుభాష్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు జగ్గర్ల ఆనంద్ గౌడ్, తిరుమల కృష్ణాగౌడ్, ఎంపీటీసీ రాజేందర్ రెడ్డి, రవిశంకర్, శక్తి కేంద్రం ఇన్‌చార్జ్ గణేష్, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి గణేష్, సంతోష్ రెడ్డి, కృష్ణ మహేష్‌గౌడ్, రాజుగౌడ్ పాల్గొన్నారు.

బీజేపీని బలోపేతం చేయాలి

గుండాల : బీజేపీని సంస్థాగతంగా బలోపేతం చేయాలని ఆ పార్టీ ఆలేరు నియోజకవర్గ కన్వీనర్ చెరిగె శ్రీనివాస్ అన్నారు. మండలంలోని సీతారాంపురం, అంబాల గ్రామాల్లో ×ప్రజా గోస బీజేపీ భరోసా శక్తి× కార్నర్ సమావేశాలను చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగుర వేసేందుకు కార్యకర్తలు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు బీరప్ప, ఉపాధ్యక్షుడు వెంకన్న, నర్సింహ్మ, బాలకృష్ణ, మల్లేష్, విజయ్‌రెడ్డి, మధన్‌మోహన్‌రెడ్డి, యాకన్న పాల్గొన్నారు.

మాయ మాటలతో మోసం చేస్తున్న కేసీఆర్

యాదగిరిగుట్ట రూరల్ : తెలంగాణ ప్రజలకు మాయ మాటలు చెప్పి కేసీఆర్ మోసం చేస్తున్నాడని బీజేపీ రాష్ట్ర నాయకులు వట్టిపల్లి శ్రీనివాస్‌గౌడ్ విమర్శించారు. సోమవారం మండలంలోని దాతర్‌పల్లి గ్రామంలో 'ప్రజాగోస-బీజేపీ భరోసా' కార్నర్ మీటింగ్‌లో పాల్గొని ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, జిల్లా కోశాధికారి అచ్చయ్య, మండల ఇన్‌చార్జ్ రచ్చ శ్రీనివాస్, బాలాచారి, కిషన్ నాయక్, రవీందర్, కిసాన్ మోర్చా అధ్యక్షులు సత్యం, రత్నమ్మ, మధు, రాజమణి, ప్రశాంత్ బాలరాజ్ పాల్గొన్నారు.

బీజేపీ బలోపేతానికి కృషిచేయాలి

వలిగొండ : భారతీయ జనతా పార్టీ అభివృద్ధికి ప్రతిఒక్కరూ కృషిచేయాలని ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు చందా మహేందర్ గుప్తా అన్నారు. బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన 'ప్రజా గోస బీజేపీ భరోసా' స్ట్రీట్ కార్నర్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సత్తయ్య,నాగేల్లి సుధాకర్, కృష్ణ, శ్రీనివాస్,అనిల్ కుమార్, రాజు పాల్గొన్నారు.

కేసీఆర్ పాలనకు చరమగీతం

ఆలేరురూరల్ : రాబోయే ఎన్నికల్లో కేసీఆర్ అవినీతి పాలనకు ప్రజలు చరమగీతం పాడడం ఖాయమన్నారు. మంగళవారం ఆలేరు పట్టణ కేంద్రంలో 'ప్రజా గోస బీజేపి భరోసా'కార్నర్ మీటింగ్‌లో ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర నాయకులు, ఆలేరు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పడాల శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బడుగు జాహంగీర్, కౌన్సిలర్ సంగు భూపతి, హరికృష్ణ, జూల శ్రీదర్, పట్టణ ప్రదానకార్యదర్శి పులిపలుపుల మహేష్, శ్రీనివాస్, బందెల సుభాష్, రాజు, సందీప్, తోట మల్లయ్య, కృష్ణ, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

తుర్కపల్లి : కేంద్రప్రభుత్వ పథకాలు బీజేపీ నాయకులు, కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకువెళ్లాలని బీజేపీ నాయకులు, ఆలేరు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పడాల శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండలంలోని గోపాల్‌పూర్ గ్రామంలో ప్రజగోస బీజేపీ భరోసా అనే కార్యక్రమం పైన సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్, మండల పార్టీ అధ్యక్షుడు లక్ష్మీనారాయణగౌడ్, రమేశ్, సైదులు, పురుషోత్తమ్‌రెడ్డి, ఆంజనేయులు, నర్సింహ్మయాదవ్, మైసయ్య, నరేందర్‌నాయక్, క్రిష్ణ, వెంకటేశం, కనకయ్య, చాంద్‌పాషా, పాండు యాదవ్, అనిల్, రమేశ్, గణేశ్, రాజు పాల్గొన్నారు.

మాయ మాటలు చెబుతున్న కేసీఆర్

ఆత్మకూరు(ఎం) : సీఎం కేసీఆర్ మాయ మాటలతో తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్నట్లు బీజేపీ జిల్లా ఇన్‌చార్జ్ నందకుమార్ యాదవ్ అన్నారు. మంగళవారం మండలంలోని కూరెళ్లలో బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన 'ప్రజాగోస -బీజేపీ భరోసా' కార్నర్ మీటింగ్‌లో పాల్గొని మాట్లాడారు. శక్తి కేంద్ర ఇన్‌చార్జ్ బండి ఉప్పలయ్య అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు మల్లారెడ్డి, రాష్ట్ర నాయకులు అబ్బయ్య, సత్యనారాయణ, కాశీనాథ్, నరసింహ, సహదేవ్, పూర్ణయ్య, రామలింగయ్య పాల్గొన్నారు.

బీబీనగర్ : నేడు గూడూరులో నిర్వహించనున్న 'ప్రజా గోస బీజేపీ భరోసా' శక్తి కేంద్ర కార్నర్ కార్యక్రమాల సందర్భంగా మంగళవారం బీజేపీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ కృష్ణ, నాయకులు పొట్కోళ్ల శ్యామ్‌గౌడ్, జంగారెడ్డి, నరోత్తమరెడ్డి, వెంకటేష్, నవీన్, జంగారెడ్డి, పాల్గొన్నారు.

విద్యుత్ ఉద్యోగులకు పీఆర్‌సీ అమలుచేయాలి



భువనగిరి : డీఈ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న విద్యుత్ ఉద్యోగులు

భువనగిరి : విద్యుత్ ఉద్యోగులతో పాటు ఆర్టీజనులకు పీఆర్‌సీని అమలు చేయాలని కోరుతూ తెలంగాణ విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్ హెచ్- 82 డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం డీఈ కార్యాలయం ఎదుట మధ్యాహ్న భోజనం విరామం సమయంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోతు భాస్కర్‌నాయక్ మాట్లాడారు. విద్యుత్ ఉద్యోగులకు, ఆర్టీజన్లకు పీఆర్‌సీ ఇస్తామని చెప్పి సంవత్సరం కాలం గడుస్తున్న ఇవ్వకపోవడం వల్ల ఇబ్బందులకు గురి అవుతున్నట్లు చెప్పారు. ఈ నెల 22న జిల్లా విద్యుత్‌కార్యాలయం ఎదుట ధర్నా చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ కార్యవర్గ సభ్యుడు హేమలత, గోపాల్, సత్తయ్య, డివిజన్ అధ్యక్షుడు రమేష్, పాండరినాథ్, నర్సింగ్‌రావు, నర్సింహ్మ, స్రవంతి, అనిల్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని నిరసన

చౌటుప్పల్ : విద్యుత్ ఉద్యోగుల సమస్యలు పరిష్కారించాలని డిమాండ్ చేస్తూ విద్యుత్ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం ట్రాన్స్‌కో డీఈ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. పీఆర్‌సీ వర్తింపజేయాలని, రెండేళ్ల సర్వీస్ పూర్తి చేసుకున్న జేఎల్‌ఎంలకు, ఏఎల్‌ఎంలుగా పదోన్నతులు ఇవ్వాలని కోరారు. అనంతరం ట్రాన్స్‌కో డీఈ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు జైపాల్‌రెడ్డి, లింగస్వామి, బాలశంకర్, శ్రీను, సురేష్, ప్రసాద్, బాలరాజు, రాజు, జంగయ్య, ఎల్లయ్య, నర్సింహ్మ, భిక్షపతి, కృష్ణవేణి, మల్లేష్, వెంకటేశ్, రామానుజం, గోలికృష్ణ పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక



నూతనంగా ఎన్నికైన పాస్టర్ ఫెలోషిప్ సభ్యులు

యాదగిరిగుట్ట : మండల పాస్టర్ ఫెలోషిప్ ఎన్నికలు మంగళవారం నిర్వహించారు. మండల అధ్యక్షుడిగా పాస్టర్ వీడీ అబ్రహం, ఉపాధ్యక్షుడిగా ఎస్.దేవాదాస్, కార్యదర్శిగా సీహెచ్ డేవిడ్ రాజు, సంయుక్త కార్యదర్శిగా ఎస్.ఘధు, ట్రెసరరీగా పి.సాంసన్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా జే.జాన్ జహంగీర్, సలహాదారులుగా సామేల్‌ను నియమించారు.

లింగబస్వేశ్వర బ్రహ్మోత్సవాలు ప్రారంభం



స్వామివారికి నైవేద్యం సమర్పిస్తున్న భక్తులు

బీబీనగర్ : మండలంలోని పడమటిసోమారం గ్రామంలో గల శ్రీలింగబస్వేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి, ఉత్సవాలను జెడ్పీటీసీ గోళి ప్రణీతాపింగళ్‌రెడ్డి దంపతులు ప్రారంభించి గణపతి పూజ, పుణ్యవచనం, కంకణధార, అఖండ దీపారాధన పూజల్లో పాల్గొన్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా మంగళవారం రాత్రి నిర్వహించనున్న స్వామి వారి కల్యాణ మహోత్సవానికి వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలిరానున్నారు. ఉత్సవాల తొలిరోజు గిరిజన భక్తులు వారి సంప్రదాయ పద్ధతుల్లో నైవేద్యాలను తయారు చేసి స్వామివారికి సమర్పించారు. ఉత్సవాల సందర్భంగా సీఐ వెంకటయ్య పర్యవేక్షణలో నలుగురు ఎస్‌ఐలు, 100 మంది పోలీస్‌లు సిబ్బందికి విధులు కేటాయించి శాంతి భద్రతల విషయంలో పకడ్బందీగా చర్యలు చేపట్టారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ గణేష్‌యాదవ్, ఎంపీడీఓ శ్రీవాణి, ఆలయ చైర్మన్ బస్వారెడ్డి, ఈఓ నరేంధర్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ బస్వయ్య, ఆలయ ధర్మకర్తలు పాల్గొన్నారు.

సేవాలాల్ జయంతిని సెలవుదినంగా ప్రకటించాలి

భువనగిరిటౌన్ : ఈ నెల 15న సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని ప్రభుత్వమే అధికారంగా నిర్వహించాలని లంబాడీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు భూక్య సంతోష్‌నాయక్ అన్నారు. మంగళవారం సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను పరిష్కరించుకుని స్థానిక రైతు బజార్ వద్ద మహారాజ్ చిత్రపటాకి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోత్నాక్ ప్రమోద్‌కుమార్, మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్, నాయకులు బర్రె సుదర్శన్, వెంకట్‌నాయక్ పాల్గొన్నారు.

రాజాపేట : సే వాలాల్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలని లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాంజీ నాయక్ చౌహన్, గిరిజన నాయకుడు భూక్య లచ్చనాయక్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని అతిథి గృహంలో నిర్వహించిన గిరిజన నాయకుల సమావేశంలో మాట్లాడారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ రాములునాయక్, నాయకులు దేవులా నాయక్, లక్ష్మణ్‌నాయక్, సీతారామ్‌నాయక్ పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం : బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని ప్రభుత్వం అధికారికంగా సెలవు ప్రకటించాలని లంబాడీల ఐక్య వేదిక ఉద్యోగుల రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఉదావత్ లచ్చిరామ్ మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. బంజారా జాతికి సంబంధించి నిర్వహించనున్న పండుగలకు ప్రభుత్వం సెలవు ప్రకటించాలని పేర్కొన్నారు.

అమర జవాన్లకు నివాళి



భువనగిరి టౌన్ : నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు

సాక్షినెట్ వర్క్ : పుల్వామా ఉగ్రవాద దాడిలో అమరులైన జవాన్ల చిత్రపటాలకు బీజేపీ, వివిధ సంఘాల నాయులు పూలామాల వేసి నివాళులర్పించారు. పలు చోట్ల కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి ఉగ్రవాదులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

లబ్ధిదారులకే ప్లాట్లు కేటాయించాలి

భువనగిరి : పట్టణంలోని 107సర్వే నంబర్‌లో 2009లో నిరుపేదలకు కేటాయించిన 789ప్లాట్లను వారికే కేటాయించాలని కోరుతూ బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురునాయకులు మాట్లాడారు. గతంలో కేటాయించిన లబ్ధిదారుల ప్లాట్లను ప్రస్తుతం నిర్వాసితులకే కేటాయించడం సరికాదన్నారు. అనంతరం తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కమిటీ అధ్యక్షుడు ఉమాశంకర్‌రావు, కౌన్సిలర్ రత్నపురం బాలరాం, నాయకులు పట్నం కపిల్, బలరాం, లక్ష్మీనారాయణ, మహమ్మద్, అంజనేయులు, కృష్ణాచారి, రమేష్, వెంకటేష్, కిరణ్ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

నేడు డబుల్‌బెడ్‌రూం ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక

బీబీనగర్ : మండలంలోని బీబీనగర్, కొండమడుగు గ్రామాల్లో నిర్మించిన ఇళ్లకు దరఖాస్తు చేసుకున్న అర్హుల్లో రిజర్వేషన్ల వారిగా లాటరీ పద్ధతి ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేయనున్నట్లు తహసీల్దార్ అశోక్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 12.30గంటలకు లాటరీ తీయనున్నట్లు మొత్తం 40ఇళ్లను కేటాయించనున్నట్లు పేర్కొన్నారు.

అర్హులకు రేషన్‌కార్డులు అందజేయాలి

భూదాన్‌పోచంపల్లి : మండల వ్యాప్తంగా అర్హులైన వారందరికీ కొత్త రేషన్‌కార్డులను మంజూరు చేయాలని సీపీఎం మండల కార్యదర్శి పగిళ్ల లింగారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని పిలాయిపల్లి గ్రామంలో సీపీఎం ఆధ్వర్యంలో ఇంటింటా తిరిగి ప్రజా వివరాలను సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోట రాంచంద్రారెడ్డి, మార్త సత్యనారాయణ, జ్యోతి, మధు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం

బొమ్మలరామారం : మండలంలోని చీకటి మామిడి గ్రామానికి చెందిన జూపల్లి జాహంగీర్, చిందం రవిలు అనారోగ్యంతో మృతి చెందడంతో మంగళవారం గ్రామ సర్పంచ్ మచ్చ వసంతా శ్రీనివాస్ గౌడ్ రూ.పదివేల ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట తిరుమలనాధ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ రాగుల బల్‌రామ్,ఉప సర్పంచ్ హలీమా జహంగీర్, గుల్లని మహేష్, బొర్ర నర్సింహ్మ, భూములు పాల్గొన్నారు.

మోత్కూరు : మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని డ్రైవర్స్ కాలనీకి చెందిన డీసీఎం డ్రైవర్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఎండీ.జహంగీర్ కుటుంబానికి రూ.22,500 ఆర్థిక సాయాన్ని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం అందజేశారు. ఆ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు రామచంద్రు గౌడ్, జిల్లా నాయకులు జి.లక్ష్మీనర్సింహ్మారెడ్డి, అవిలుమల్లు, మండల నాయకులు కరుణాకర్‌రెడ్డి, శ్రీనివాస్, శ్రీనివాస్, నాగార్జున్‌రెడ్డి, వెంకన్న, యాదగిరి, ప్రకాష్‌రెడ్డి పాల్గొన్నారు.

స్థల పరిశీలన

తుర్కపల్లి : నేడు నిర్వహించే సేవాలాల్ ఉత్సవాలకు సేవాలాల్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు ధనావత్ హరినాయక్ ఆధ్వర్యంలో ప్రభుత్వం సేవాలాల్ దేవాలయ నిర్మాణానికి కేటాయించిన భూమిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రవినాయక్, ధూప్‌సింగ్‌నాయక్, బద్దునాయక్, భాస్కర్‌నాయక్, బద్రునాయక్, బిక్షపతి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

త్రోబాల్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పూర్ణచందర్‌రాజు

ఆత్మకూరు(ఎం) : తెలంగాణ రాష్ట్ర త్రోబాల్ ఉపాధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన ప్రతికంఠం పూర్ణచందర్‌రాజు మంగళవారం ఎన్నికయ్యారు. హైదరాబాద్‌లోని ఫిజికల్ ట్రైనింగ్ కళాశాలలో నిర్వహించిన సమావేశంలో ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ఆయనను అభినందించారు. ఆయన వెంట ఉమ్మడి నల్లగొండ జిల్లా త్రోబాల్ ప్రధాన కార్యదర్శి మోత్కూరు యాదయ్య తదితరులు ఉన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

ఆత్మకూరు(ఎం) : మండలంలోని పోతిరెడ్డిపల్లిలో కోల కలమ్మకు మంజూరైన రూ. 55వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బీసు చందర్‌గౌడ్ మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గనగాని మాధవి, ఉపసర్పంచ్ ఎర్ర శోభ, గౌడ సంఘం రాష్ట్ర నాయకులు గనగాని మల్లేశం గౌడ్, నాయకులు జక్క మల్లారెడ్డి, మక్తాల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

వలిగొండ : గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కల్లూరు మల్లేశం అన్నారు. మంగళవారం మండలంలోని పులిగిల్లలో కార్మికుల పాదయాత్రను జయప్రదం చేయాలని పోస్టర్ ఆవిష్కరించి ఆయన మాట్లాడారు. పైళ్ల గనపతి రెడ్డి, వాకిటి వెంకట్ రెడ్డి, భిక్షపతి, నర్సింహ, సాలయ్య పాల్గొన్నారు.

ప్రభుత్వాస్పత్రిలో డీవైఎఫ్ఐ సర్వే

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని ప్రభుత్వాస్పత్రిలో మంగళవారం డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో మౌలిక వసతులపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు పల్లె మధుకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వాస్పత్రిలో 16మంది వైద్యులు అవసరం ఉండగా ముగ్గురు మాత్రమే ఉన్నారన్నారు. ప్రభుత్వాస్పత్రిని 100పడకల ఆస్పత్రిగా తీర్చిదిద్దాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దేవరాజు, నాగరాజురెడ్డి, శంకర్‌రెడ్డి, వెంకటేష్, మాధర్, సుందర్, తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు సైన్స్ ట్యాలెంట్ టెస్ట్

రాజాపేట : సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు మండల స్థాయి సైన్స్ ట్యాలెంట్ టెస్టు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆన్‌లైన్‌లో నిర్వహించగా గెలుపొందిన విద్యార్థులకు ప్రత్యేక బహుమతులు అందజేశారు. ప్రథమ బహుమతి రఘునాథపురం 9వ తరగతి విద్యార్థి వీ స్నిగ్ధ, ద్వితీయ బహుమతి రాజాపేట 8వ తరగతి విద్యార్థి బీ సంజ్యారెడ్డిలు గెలుచుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్‌ఎం బూర్గు మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.